నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 30, ఏప్రిల్ 2024 పేజీలు: 04



# నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

- అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరిన ఎమ్మెల్యే బత్తుల
- కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జై వీర్..

పూర్తి 5వ పేజీలో..

## పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను

# 50వేల మెజార్టీతో గెలిపించాలి..

### తీన్మార్ మల్లన్న, ఝాన్సీ యశస్వినిరెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) -ఏప్రిల్ 29:

**రాబోయే పార్లమెంటు,** శాసన మండలి ఎన్నికలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని కంఠాయపాలెం రోడ్డు లో గల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఆవరణలో పార్లమెంట్, శాసనమండలి ఎన్నికల సన్నాహక సమావేశం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హను మాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గం శాసన సభ్యురాలు హనుమాడ్ల యశస్విని రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు ఎలాంటి సౌకర్యాలు పొందుతున్నారో అలాంటి సౌకర్యాలను ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న మిగతా 2లో..



# గుట్టను ముడితే ఓటుకు దూరం..

- ముక్తకంఠంతో మైలారం గ్రామ ప్రజల నిరసన జ్వాల
- గుట్ట ముద్దు.. ఓటు వద్దు.. అంటున్న మైలారం గ్రామ ప్రజలు
- పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం..
- మైనింగ్‌తో ఆగమైపోతాం..

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, ఏప్రిల్ 29:

మైలారం గుట్ట మైనింగ్ వారికి అనుమతులు ఇవ్వడం పట్ల తీవ్రస్థాయిలో గ్రామ ప్రజలు అగ్రహ జ్వాలతో మండిపడుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మైలారం గ్రామంలో అనుసరించుకొని ఉన్న గుట్ట మైనింగ్ వారికి అప్పజెప్పడంపై గ్రామస్తులు తీవ్రస్థాయిలో సోమవారం పెద్ద ఎత్తున నిరసన జ్వాల తెలిపారు. ఈ గుట్ట కు అనుసరించుకొని గ్రామంలో అనేక ఇల్లు ఉన్నాయని, గుట్టపై నలు మూలల ప్రధాన ఆలయాలు అనుసరించుకొని ఉండడంతో మిగతా 2లో..







# గుట్టను ముడితే ఓటుకు దూరం..



(మొదటి పేజీ తరువాయి..)

మైనింగ్ వారు ఆ గుట్టను తొవ్వేందుకు ముందుకు రావడం అట్లా గత నెల రోజుల క్రితం అడ్డుపడి పనులను ఆపివేయడం జరిగింది. మళ్లీ మైనింగ్ వారు ప్రభుత్వం ఇచ్చిన పత్రాలను తీసుకొచ్చి మైనింగ్ తీయడానికి సిద్ధపడటంతో పూర్తిస్థాయిలో గ్రామస్తులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముక్తకంఠంతో మైనింగ్ వారు మైలారం గుట్ట దగ్గరికి వచ్చి పనులు చేపడితే గ్రామం మొత్తం పార్లమెంటు ఎన్నికను బహిష్కరిస్తున్న అంటూ ముందుకు వచ్చారు. గుట్ట ముద్దు.... ఓటు వద్దు అనే నినాదంతో కరపత్రాన్ని విడుదల చేశారు. ఇట్టి విషయంపై ప్రజాప్రతినిధుల ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు తీరు కూడా మారకపోవడంతో పై పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. మైలారం గుట్టపై మైనింగ్ కోసం ఇచ్చిన అక్రమ అనుమతులను రద్దు చేసే వరకు మా పోరాటం మరింత తీవ్రస్థాయిలో ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. పర్యావరణాన్ని పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారికి బాసటగా మరికొందరు మేమున్నామంటూ ధైర్యాన్ని ఇచ్చి ముందుకు వచ్చారు. మా గ్రామస్తుల జీవన విధ్వంసం పై మైనింగ్ కు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై తీవ్రస్థాయిలో గ్రామస్తులు మండిపడుతున్నారు. ఏదేమైనా మైలారం గుట్టను తాకుతే అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ ముక్తకంఠంతో హెచ్చరించారు. మైలారం గుట్ట మైనింగ్ విషయం రానున్న రోజుల్లో ఏవిధంగా తీవ్ర రూపం దాల్చుందోనాని ఆయా మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు.










# కడియం కావ్యను 50వేల మెజార్టీతో గెలిపించాలి



(మొదటి పేజీ తరువాయి..)

టీచర్లకు కూడా అమలయ్యే విధంగా కృషి చేస్తానని ప్రభుత్వ స్కూళ్లలో 12 నెలలకు వస్తున్న వేతనం మాదిరిగా ప్రవేట్ టీచర్లకు కూడా అదే మాదిరిగా వచ్చే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కాకుండా నష్టాల బారిన పడిన ప్రైవేట్ స్కూల్లను కూడా ప్రభుత్వం అడాప్ట్ చేసుకునే విధంగా, రాయితీని పెంచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేయిస్తానన్నారు.

గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసి పారిపోయారని అన్నారు. అంతేకాకుండా నేను ఎమ్మెల్సీగా బరిలో ఉన్నప్పుడు తొర్రూరు పట్టణానికి చెందిన ఓ వృద్ధురాలు 400 రూపాయలు అందించి బొట్టుపెట్టి ఆశీర్వదించిందని అన్నారు. 70 కేసులు నా పైన పెట్టిన అవి ప్రజల కోసమే పోరాడే క్రమంలోనివే తప్ప నా వ్యక్తిగత కేసులు కావని అన్నారు. తీన్మార్ మల్లన్న ఎక్కడికి వెళ్లినా కానీ ఈసారి కూడా 100కు 82% ఓట్లు వేసి మల్లన్నను గెలిపిస్తామని పట్టభద్రులు అంటున్నారన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డిలు మాట ఇస్తే తప్పేవారు కాదన్నారు. నియోజకవర్గంలో మహిళలకు పదవులు ఇవ్వడమే కాకుండా స్థానిక ప్రజా ప్రతినిధులకు నియామకాలు నిర్వహించాలని వేదిక ద్వారా కోరారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాగానే పెరిగిపోయిందని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 400 ఉన్న గ్యాస్ ధర 1100 కు పెరిగిందని అన్నారు. జన్ధన్ ఖాతాలలో 15 వేల రూపాయలు వేస్తామని వేయకుండా మోసం చేసిన బిజెపికి ఓటు వేయకుండా మల్లన్న గెలిపించాలని కోరారు. పట్టభద్రుల అభ్యర్థిగా గెలిపిస్తే మీ పాఠశాల తరపున ఎప్పుడు పిలిచిన మీ ముందుంటానన్నారు. రెండు క్రియేట్ చేసిన మల్లన్న తీన్మార్ మల్లన్న ప్రోగ్రాం వస్తుందంటే ఈ దేశంలోనే కాదు ఏ దేశంలో నైనా తర్కించి చూస్తారన్నారు. అనంతరం కడియం కావ్య మాట్లాడుతూ ఈ నియోజకవర్గ ప్రజలు 40 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న నాయకున్ని ఓడించి 26 సంవత్సరాల యశస్విని రెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అందనంత ఎత్తులో నిలబెట్టారని అన్నారు.ఎక్కడ చూసినా కూడా యశస్విని రెడ్డి గెలుపు మీదనే ఫోకస్ అయిందని చర్చించుకుంటున్నారన్నారు. వృత్తిరీత్యా డాక్టర్‌గా సేవలందించడమే కాకుండా కడియం ట్రస్ట్ ఫౌండర్‌గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని మా స్వగ్రామం మా అమ్మమ్మ గారి ఇల్లు కంఠాయపాలెం అయినందున చిన్ననాటి నుండి తొర్రూరు ప్రాంతం అన్న, కంఠాయపాలెం గ్రామం నాకెంతో ఇష్టమని అన్నారు. 35 సంవత్సరాల తర్వాత నాకు ఈ అవకాశం వచ్చిందని మహిళా సమస్యల పట్ల యువత సమస్యల పట్ల నాకెంతో పట్టు ఉన్నదన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచు అభ్యర్థులు,జడ్పిటిసి అభ్యర్థులను కానీ గెలిపించుకోవాలని కోరారు. యశస్విని రెడ్డి 50 వేల మెజార్టీతో గెలిపిస్తామని వేదికల ద్వారా వారిచ్చిన హామీని చూస్తుంటే నా గెలుపు 50వేల మెజార్టీతో ఎప్పుడో ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. నేను లోక్సభ అభ్యర్థిగా గెలవగానే యశస్విని రెడ్డి కోరిక మేరకు ఈ నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించి యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డిల సహకారంతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ.. రైతులకు సమన్యాయం, గిట్టుబాటు ధర, 30రోజులలో పంట నష్టపరిహారం రైతులకు ఎగుమతి దిగుమతి చేసుకునే వెసులుబాటును, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని, జాతీయ ఉపాధి కూలీకి రోజుకు 400 రూపాయలు ఇచ్చే విధంగా మానిఫెస్టో రూపకల్పనలో పొందుపరిచారని అన్నారు. అధికారంలోకి వస్తే హక్కులను రద్దు చేస్తామన్న బిజెపి కావాలా,హక్కులను కల్పించే కాంగ్రెస్ కావాలా అని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో ప్రాణ త్యాగాలు చేసిందని, ఇప్పుడున్న బిజెపిలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారు ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడే మరింత అభివృద్ధి చేసుకునే వీలుంటుంది మన ఉద్యోగా లు మన సంపద మనకే దక్కుతాయని అన్నారు. అనంతరం ఝాన్సీ యశ స్విని రెడ్డిలు తీన్మార్ మల్లన్నను శాలువతో సత్కరించా రు. అనంతరం ప్రైవేట్ టీచర్స్, రిటైర్డ్ టీచర్స్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి, కడియం కావ్యలను శాలువాతో సత్కరించారు. చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాండ్ల దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి ఝాన్సీ యశస్విని రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాకుండా వివిధ గ్రామాలకు మండలాలకు చెందిన 300 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రె స్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, పిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, టస్మా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, ఆర్యభట్ట హైస్కూల్ యజమాని మధుకర్ రెడ్డి, విజయ పాల్ రెడ్డి, కొడకండ్ల మండల ఇంచార్జ్ గంజి ప్రసాదరెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# నివేదిత, లక్ష్మారెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ మీటింగ్





**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి నివేదిత, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లను భారీ మెజార్టీ గెలిపించాలని, కేటీఆర్ సోషల్ మీడియా వారియర్స్ విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్ పల్లిలో సోషల్ మీడియా మీట్, గ్రేట్ విత్ కేటీఆర్ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సోషల్ మీడియా ప్రతినిధులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగేలా కాంగ్రెస్- బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాల్సిందేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను రాజీలేని పోరాటాలతో కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే అని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో పాటు మాజీమంత్రి మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు, ఇతర ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ బై ఎలక్షన్స్ నుంచి ఆరుగురు విత్ డ్రా

- ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ఎన్నికల అధికారి సీఈఓ మధుకర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ :**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం బై ఎలక్షన్ల నేపథ్యంలో, ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసి, పోటీ నుంచి ఆరు మంది తప్పుకున్నట్లు, ఎన్నికల అధికారి, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ... ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ప్రజలందరూ స్వచ్ఛందంగా ఓటింగ్లో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి విత్ డ్రా చేసుకున్న వారు సర్వే సత్యనారాయణ, రేకుల సైదులు, రాజేందర్ పొన్నాల, జె. నర్సింగ్ రావు, బండారి రాకేష్, జాజుల భాస్కర్ లు వారి నామినేషన్స్ విత్ డ్రా చేసుకున్నట్లు తెలిపారు.

## మాల మహానాడు సోషల్ మీడియా కన్వీనర్‌గా జోసెఫ్ మౌర్య నియామకం

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఏప్రిల్ 29:**
హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తలసమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా నాగటి జోసెఫ్ మౌర్యని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల సంఘాల చైర్మన్ చెరుకు రామచందర్ గుడిమల్ల వినోద్ నల్లాల కనకరాజు బరిగెల వెంకటస్వామి నాను అనిల్ మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఏ కుల సురేష్ చింతపల్లి కాశీనాథ్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ప్రచారంలో దూసుకుపోతున్న 'కారు'

- సాయన్న బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి





**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారానికి జన సునామీ తరలివచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత క్యాంపెయిన్ కు జనమంతా పెద్ద ఎత్తున మద్దతు పలికారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత పలు బస్తీలు, కాలనీల్లో పర్యటించారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని డ్రామాడినా గెలిచేది బీఆర్ఎస్సేనని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ లో ప్రజా స్పందన చూస్తుంటే నివేదితకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న 5వ వార్డులోని ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. నేడు కాంగ్రెస్ పాలనలో పథకాలు బంద్ అవుతున్నాయని గుర్తుచేశారు. సాయన్న సేవలకు గుర్తుగా తనకు ఒక్క అవకాశమివ్వాలని కోరారు. ప్రజాసేవలో అనునిత్యం అందుబాటులో ఉంటానని, సాయన్న పేరు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించి కంటోన్మెట్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని చాటిచెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కిరణ్, సీనియర్ నాయకులు రావుల సతీశ్, యాదగిరి, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశమివ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా..

- కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ అన్నారు. సోమవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 3వ వార్డు మడ్ ఫోర్ట్, డబల్ బెడ్ రూమ్, ఖారాన బస్తీ, అంబేద్కర్ నగర్ బస్తీ లలో గడప గడపకు ప్రచారం నిర్వహించిన కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్. అనంతరం బస్తీ వాసులు పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం వలనే కంటోన్మెంట్ అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. బస్తీలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదాని మండిపడ్డారు. ఒక్క అవకాశం ఇచ్చి చూడండి నియోజవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్థానని హామీ ఇచ్చారు. ఈసారి మే 13న జరిగే కంటోన్మెంట్ బై ఎలక్షన్ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, మరియు మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.











# గంగమ్మ జాతరలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) – ఏప్రిల్ 29:**
మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఈరోజు జరిగిన గంగ జాతరలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ కంపసాటి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు చిమట మల్లయ్య, రవి, పాపారావు, కంపసాటి మధుసూదన్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



# రెండో వార్డులో టీ.ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

- సేవ చేయడానికి వస్తున్న ఆశీర్వదించండి: నివేదిత

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 2వ వార్డు పరిధిలోని టీ.ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గన్ బజార్ తో పాటు పలు ప్రాంతాల్లో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. నివేదిత మాట్లాడుతూ... సాయన్న కుమార్తె అయిన తనకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలని నివేదిత కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్య మని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, పనులేవీ జరగడం లేద ని విమర్శించారు. మళ్లీ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ కే ఓటేయాలని నివేదిత విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కుమార్ ముదిరాజ్, సీనియర్ నాయకులు దేవలపల్లి శ్రీనివాస్, వాహబ్, అజ్జు, సమీర్, ఫసీ, రఘురామన్, ఆంజనేయులు, జిలానీ, నర్సింహ, మల్లేశ్, మహేశ్, తబ్రేజ్, సురేశ్, పొన్నాల బాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న కారు

## – నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**
మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో శ్రీనగర్ కాలనీ భవాని నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం చేస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు అనంతరం స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ స్థానికుడైన రాగిడి లక్ష్మిరెడ్డి గత 25 సంవత్సరాల నుండి ఈ పదవి లేకున్నా అనేక సామాజిక సేవలు చేస్తూ మల్కాజ్గిరి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్న వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి స్థానికేతరులైన కాంగ్రెస్ బిజెపి పార్టీ అభ్యర్థులు అభ్యర్థుల అబద్ధపు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అని మీ అమూల్యమైన ఓటు రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై వేసి గెలిపించాలని వారు కోరారు అనంతరం ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు విఠల్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు తిప్పిరి రాజబాబు, టేకి రాజశేఖర్, టేకులపల్లి రామచందర్, గుంగూర్ అశోక్, దేవులపల్లి యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, కర్ణ, వల్లూరి ప్రభాకర్, రామకృష్ణ, సుగుణాకర్, మంగోలి శివ, గణేష్, మహిళా నాయకురాలు ప్రీతి రెడ్డి, లావణ్య ముదిరాజ్, మల్లమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని ఆత్మహత్య వృద్ధురాలు

**వేములపల్లి ఏప్రిల్ 29 (నేటి ఫోకస్ న్యూస్):**
కన్న కుమారులు చూడడం లేదని మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వేములపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బుగ్గ బావి గూడెం గ్రామానికి చెందిన రేఖ పుల్లమ్మ(75) ఒంటరిగా నివసిస్తుంది. ఈమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. కన్న కుమారులు పట్టించుకోవడంలేదని మనస్థాపానికి గురైంది. సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇరుగుపొరుగు వారు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతురాలి కూతురు మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దాచేపల్లి విజయ్ కుమార్ తెలిపారు.









# నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

- అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరిన ఎమ్మెల్యే బత్తుల
- కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే జై వీర్





**మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 29 :**

నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడు షో లో పాల్గొన్న నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ పార్టీ కిల్లా అనే పేరుని మరోసారి మీరు ఇచ్చే అత్యధిక మెజారిటీతో రుజువు చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మీద ఉందని అన్నారు. ఇంతటి ఎండలో కూడా వేలాదిగ కదలి వచ్చి మాకు ఘనస్వాగతం పలికినందుకు ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల లోనే చిన్న హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు . రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 వ తేదీ లోపు అమలవుతుందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు . పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేయలేని బిఆర్ఎస్ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. మతోన్మాద బిజెపి కి ఓటు వేసిన ఫలితం లేదని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ వచ్చేలా, అత్యధిక ఓటింగ్ పోల్ అయ్యేలా అందరూ కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుల్లెంల సైదులు, పి.సి.సి జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య, డి.సి.సి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, జిల్లా నాయకులు మునుగొట్టి యాదయ్య ఆగమోత్కూర్ యమ్.పి.టి.సి షఫీ, కుక్కడం యమ్.పి.టి.సి మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరువు కాలంలో ఆసరా అవుతున్న ఉపాధి హామీ పథకం

- పనికి తగ్గ వేతనం ఇవ్వాలి కోరుతున్న ఉపాధి హామీ కూలీలు
- ప్రభుత్వ కొలతల ప్రకారం పని చేస్తే కనీస వేతనం ఇవ్వబడుతుందన్న ఉపాధి హామీ అధికారులు

**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 29:**

ప్రస్తుతం దేశంలో కానీ రాష్ట్రంలో కానీ వర్షాబావ పరిస్థితుల వల్ల కరువు తాండవిస్తున్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పిస్తున్న తరుణంలో ఇది ఎంతోకొంత కుటుంబ పోషణకు ఆసరా అవుతుందని వేములపల్లి మండల పరిధిలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు వారి అభిప్రాయం వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాల సందర్భంగా ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉండడంతో ఎండ వేడిమికి తాళలేక పోతున్నామని, అలాగే నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నామని వారు అన్నారు, ఈసందర్భంగా పనిచేసే ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలకు టెంట్లు సమకూర్చడం మరియు అట్టి ప్రాంతంలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. చేసే పనికి సరియైన శ్రమకూలి ఇవ్వాలని కోరుతున్న ఉపాధి హామీ కూలీలు :- తాము వేసవి తాపానికి తట్టుకొని చేస్తున్నట్టు పనికి సరియైన ఉపాధి కూలీ ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యనే ఉపాధిహామీ కూలి పని చేసే ప్రతి ఒక్కరికి కనీస దినసరి కూలి 300 రూపాయలు ఇస్తామని చెప్పగా అలా కాకుండా మాకు రోజువారీ కూలి 100 నుండి 150 రూపాయలు మధ్యలోనే మా అకౌంట్లో పడుతున్నాయని అన్నారు, ప్రభుత్వ అధికారులు ప్రస్తుతం ఉన్న కరువును దృష్టిలో ఉంచుకుని మా శ్రమను గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 300 రూపాయలు మా ఎకౌంట్లో జమ అయేట్లు చూడాలని అధికారులను కోరారు.







**దీనిపై ఉపాధి హామీ మండల అధికారులను వివరణ కోరగా..**

అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నటువంటి కూలీలు ప్రభుత్వం వారు నిర్దేశించినటువంటి కొలతల ప్రకారం పనిచేస్తే సరియైన వేతనం ఇవ్వబడుతుందని అలాకాకుండా వారి ఇష్టానుసారం పనిచేసే ప్రాంతంలోకి వెళ్లి మస్టర్లో హాజరు వేసుకొని గంటో అర్థగంట కూర్చొని వస్తే సరియైన వేతనం పడదని అన్నారు, దీనిపై వివరణ ఇస్తూ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన కొలతల ప్రకారం ఇలా ఉందని

**చెరువులో పూడికతీత..:** ఒకటి నుండి పదిమంది ఉన్న గ్రూపులో 3.08 పొడవు 1.0వెడల్పు, 0.5లోతు,1.54 ఘనపరిమాణం.

**గడ్డి నేలలో పనిచేస్తున్న క్రమంలో..:** ఒకటి నుండి పదిమంది గల సభ్యుల ప్రకారం 3.23 పొడవు, 1.0వెడల్పు,0.03లోతు,0.97 ఘనపరిమాణం.

**పాత కాలువలో పూడిక తీయడం..:** ఒకటి నుండి పదిమంది ఉన్న సభ్యుల ప్రకారం 5.13 పొడవు,1.0వెడల్పు,0.3లోతు,1.27 ఘనపరిమాణం. ఈ విధంగా మండలంలో ఉన్నటువంటి ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వ నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేస్తే వారికి కనీస వేతనం రోజుకు 300 రూపాయలుగా వారికి చెల్లించబడుతుందని తెలిపారు.

## వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి

# పంజ కల్పనకే ముస్లింల సంపూర్ణ మద్దతు

- ముస్లింలకు విద్యా ఉద్యోగాలలో 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసం చేసిన టిఆర్ఎస్
- కేబినేట్ లో ముస్లింలకు ఒక్క మంత్రి పదవి ఇవ్వకుండా ముస్లిం సమాజాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ముస్లింల సంక్షేమం కేవలం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యం
- మైనార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ అమీర్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 29:**

పట్టణ కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి అయిన పంజా కల్పనకే ముస్లింల సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొంటూ గత ప్రభుత్వమైన బీఆర్ఎస్ ముస్లింలకు విద్య ఉద్యోగ విషయాలలో 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు అధికారం చేపట్టి ముస్లింలకు రిజర్వేషన్లను కల్పించే విషయంలో పూర్తిగా మోసం చేసిందని ఆరోపిస్తూ గత మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింలు బీఆర్ఎస్ పార్టీని ఓడించడంలో తమ వంతు పాత్రను పోషించారని గుర్తు చేస్తూ ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందనుకుంటే ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కేబినెట్ లో ఒక్క ముస్లిం మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటని విమర్శిస్తూ త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లింల సత్తా ఏమిటో బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలకు చూపుతామంటూ ముస్లింల సంక్షేమం కేవలం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని అంటూ పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్ ప్రాంతానికి చెందిన పంజకల్పన వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేయడం అభినందనీయమని అంటూ కల్పన వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు అయినప్పటికీ ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్1 గ్రూప్2 గ్రూప్3ఉపాధ్యాయ ఎంట్రెన్స్ టెస్ట్ అయిన టెట్ మరియు పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ శిబిరాలు మరియు నిరుద్యోగులకు అనేక రకాలైన ఉద్యోగ తర్ఫీదులతోపాటు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించి విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపడం జరిగిందని అదేవిధంగా మహిళా సాధికారితే ధ్యేయంగా పాలకుర్తి నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాలకు చెందిన మహిళలు తన కాళ్లపై తమ నిలబడే విధంగా మరియు ఆర్థికంగా బలపడే విధంగా కుట్టు మిషన్ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణతో పాటు ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తన వంతు కృషి చేయడం జరిగిందని తెలుపుతూ వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇలాంటి నిరుపేద కుటుంబానికి చెందిన పంజా కల్పనకే వరంగల్ పార్లమెంటుకు సంబంధించిన సబ్బండ మరియు బహుజన వర్గాల ప్రజలు మద్దతు తెలిపి ఆమెను పార్లమెంటుకు వెళ్లే విధంగా తమ తమ ఓట్ల ద్వారా అత్యధిక మెజార్టీని ఇచ్చి ఆశీర్వాదాలు ఇవ్వాలని పిలుపునిస్తూ వరంగల్ పార్లమెంట్ లో ఉన్న ముస్లిం సమాజం మొత్తం కల్పనకే మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ పాషా,మహమ్మద్ గఫార్, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ అబ్బాస్ అలీ, షేక్ యాకుబ్ పాషా,సయ్యద్ ఖాజాపాషా సలీం పాషాతదితరులు పాల్గొన్నారు.





# నర్సింగాయిపల్లిలో పశుగ్రాసం దగ్ధం

**– రైతుకు ఆర్థిక చేయూతనందించిన చిన్నారెడ్డి, మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రం శివారులో గల నర్సింగాయపల్లిలో రైతు కుమ్మరి నాగయ్యకు చెందిన లక్ష రూపాయల విలువ గల పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ పద్మ పరశురాం విజ్ఞప్తి మేరకు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిలు సోమవారం వేరువేరుగా సంఘటన స్థలాన్ని సందర్శించి రైతును ఓదార్చారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఇరువురు నేతలు రైతు నాగయ్యకు కొంత ఆర్థిక సాయం చేశారు.

# ఎమ్మెల్యేకు జర్నలిస్ట్ ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డికి జర్నలిస్ట్ రవి ప్రసాద్ ఘన సన్మానం చేశారు. తన చిన్ననాటి మిత్రుడు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ తో కలిసి ప్రచారంలో భాగంగా తన ఇంటికి వచ్చిన ఎమ్మెల్యేను ఆయన ఆప్యాయంగా పలకరించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యేకు గౌరవప్రదమైన మర్యాద ఇస్తూ శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్ కుమార్ డి. దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా

# పోలీసులు కృషి చేయాలి

**డిఐజి అమోఘ్ జీవన్ గాంకర్. (ఎన్నికల పరిశీలకులు)**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా పోలీసులు కృషి చేయాలని ఎన్నికల పరిశీలకులు (డిఐజి) అమోఘ్ జీవన్ గాంకర్ అన్నారు. సోమవారం వనపర్తి నియోజకవర్గంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్థానిక డిఎస్పీతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లు ధైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు ధైర్యం కల్పించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ బూత్ కు 100 మీటర్ల అవతల



వాహనాలు నిలిపేలా చూడాలని తెలిపారు. వికలాంగులకు నేరుగా బూతులోకి తీసుకువెళ్లే వెసులుబాటును కల్పించాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం నియంత్రణలో పోలీసు యంత్రాంగం ఉందని అందుకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి సిఐ నాగభూషణ రావు పట్టణ ఎస్సై జయన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు కొమ్ము కాస్తూ నిరుపేదలను నిర్లక్ష్యం చేసే

# బిజెపికి ఓటు వేయొద్దు: ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తూ నిరుపేదలను నిర్లక్ష్యం చేస్తున్న బిజెపికి ఎందుకు ఓటు వేయాలని స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి ప్రశ్నించారు. సోమవారం వనపర్తిలో సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలి రాముడు, దేవుడు అంటూ అక్షింతలపై దృష్టి సారించి ప్రజలను మభ్యపెడుతూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని నేటికి తమ హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అలాగే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రానికి మేలు జరుగుతుందని అందుకు అనుగుణంగా ఎంపీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బర్ గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

